నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం
20 జనవరి
2025
పేజీలు 8
గుంటూరు పల్నాడు

# జీవనం.. దుర్భరం



- ఎన్ని ప్రభుత్వాలు మారినా మారని తలరాతలు
- సెంటు భూమిలేని నిరుపేదలు
- అద్దె స్థలాలలో డేరాలు
- గత కొన్ని సంవత్సరాలుగా డేరాలలోనే నివాసం
- వెనిగండ్ల బుడగ జంగాల దీనగాథ
- వారి వైపు కన్నెత్తి చూడని పాలకులు, అధికారులు



**పెదకాకాని, మేజర్ న్యూస్ :** అక్షర జ్ఞానం లేని అమాయకత్వం ఒ వైపు... మరోవైపు పాలకులు, అధికారుల ఆలసత్యంతో అభివృద్ధికి ఆమడు దూరంలో ఉంది. గుంటూరు పట్టణానికి కోత వేటు దూరంలో.. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మండల పరిధిలోని వెనిగండ్ల బుడగ జంగాల కాలని. మా కాలనీ పేరు లాగా మా బుడగ జంగాల బతుకులు కూడా అలాగే ఉన్నాయని, అక్కడ బుడగ జంగాల కాలంలోని బుడగ జంగాలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో 40 సం. క్రితం మా పెద్దలు ఖమ్మం,నల్గొండ, జిల్లాల నుండి బతుకుదెరువు కోసం వలస వచ్చి ఉమ్మడి గుంటూరు జిల్లాలోని కొన్ని గ్రామాలకు వచ్చి నివాసం వున్నారు. అదేవిధంగా పెదకాకాని మండలం,వెనిగండ్ల గ్రామంలోని కచ్చేరి చ్చావిడి వద్ద డేరాలు వేసుకునిజీవనం సాగించేవారు. బుర్రకథలు, ఈతకు చాపలు అల్లటం, బిక్షాటన చేసేవారు. 46 (1979 లో) సంవత్సరం క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వారు వెనిగండ్ల ఊరు చివర గల సర్వే నెంబర్ 51/3 బి లో 27 ప్లాట్లు 4 సెంట్లు చొప్పున తాటాకు ఇల్లు కట్టించి ఇచ్చియున్నారు. అనంతరం 2000 సం.లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ పక్కా ఇల్లు కొట్టుకొని చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.అయితే అప్పట్లో 27 మందికి ప్లాట్లు ఇచ్చారని, ప్రస్తుతం 150 కుటుంబాలు దాకా ఉన్నాయన్నారు. ఉంటానికి ఇల్లు లేక, కొనటానికి స్తోమత లేక భ్రమరాంబ పురం కాలనీలో డేరాలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు సార్లు టిడిపి, ఒకసారి వైఎస్ఆర్సిపి వచ్చిన మా తలరాతలు మారలేదని వా రావేదన వ్యక్తం చేశారు. దీనికి తోడు కుల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని, మా బుడగ జంగాల కులం ఏ కేటగిరి చెందిందో మాకు ఇంతవరకు అర్థం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మా బేడ బుడగ జంగాల కులానికి ఎస్సీలుగా గుర్తించి మిగతా 3వ పేజీలో

# రిజిస్ట్రేషన్ కావాలంటే చేయి తడపాల్సిందే..!!



ఉమ్మడి గుంటూరు జిల్లా లోని అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అవినీతిరాజ్యమేలుతోంది. ఈ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో ఉన్న అన్ని కార్యాలయాల్లో డాక్యుమెంట్ రైటర్లు, బ్రోకర్లు లంచగొండుల్లా మారి రిజిస్ట్రేషన్లకు వెళ్లే ప్రజల జేబులకు కన్నం వేస్తున్నారు. నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లకు అన్ని డాక్యుమెంట్లు ఉన్నా ఫీజు టు ఫీజు చెల్లించుకోవటం సామాన్యుల వంతైంది. గుంటూరు, పొన్నూరు, తెనాలి, మంగళగిరి మాచర్ల, వినుకొండ, నరసరావుపేట సబ్ డివిజన్ తో పాటు గుంటూరు జిల్లాలోని అనేక సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో బ్రోకర్ల మాటే చెల్లుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న యంగ్ డైనమిక్ జిల్లా కలెక్టర్లు దృష్టి సారిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం అయ్యేటట్లు లేదు...

– గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

- ఏళ్ల తరబడి సాగుతున్న లంచాల బాగోతం
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పాతుకుపోయిన అవినీతి..
- డాక్యుమెంట్ విలువను బట్టి వసూలు
- అంతా దళారుల కనుసన్నల్లోనే

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో లంచం ఇవ్వకపోతే ఏ పనీ కాదు. రిజిస్ట్రేషన్లు కావాలంటే చేయి తడపాల్సిందే. ఇది గత కొంతకాలం నుంచి జరుగుతున్న తంతే. ఈ అవినీతిపై గత కొంతకాలం నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలువినిపిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కార్యాలయాల్లో కొంతమంది సబ్ రిజిస్టార్లు, డాక్యుమెంట్ రైటర్లు, కొంతమంది బ్రోకర్లు పనికీ ఓ రేటు కట్టి ముడుపులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ ఫీజుతోపాటు..అధికారులకు అదనపు ఫీజు చెల్లించుకోవాల్సిందే. ప్రతి నెలా రూ.లక్షల్లో అక్రమార్జన సాగిస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. దీంతో మధ్య తరగతి ప్రజలు సబ్ రిజిస్ట్రార్కార్యాలయాలకువెళ్లడానికి భయపడుతున్నారు. కొత్తగా ఆవిర్భవించిన పల్నాడు జిల్లాలోని అనేక సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అవినీతి దందా జోరుగా సాగుతోంది. అక్రమాలకు అలవాటు పడ్డ రిజిస్టార్లు వేలాది రూపాయలు మిగతా 3వ పేజీలో

# కోటి విలువైన సిగరెట్ల స్వాధీనం

## అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్న సెంట్రల్ జీఎస్టీ అధికారులు




**గుంటూరు,మేజర్ న్యూస్ :** గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్లోని విజయవాడ యాంటీ-ఎవేషన్ అధికారులు 25,38,000 సిగరెట్ స్టిక్స్ మరియు 46,000 పౌచ్ స్పిట్ టొబాకో (ఖైనీ) స్వాధీనం చేసుకోవడం ద్వారా పెద్ద అక్రమ నిల్వ మరియు అక్రమ వ్యాపారాన్ని అడ్డుకున్నారు. వీటి విలువ ఎం.అర్.పి. ప్రకారం మొత్తం కోటి రూపాయాలు వుంటుందని కస్టమ్స్ అండ్ సెంట్రల్ ట్యాక్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి తెలిపారు. శనివారం జరిగిన ఒక ముఖ్యమైన ఆపరేషన్లో, గుంటూరు సీజీఎస్టీ కమిషనరేట్లోని విజయవాడ అజిత్ సింగ్ నగర్లో కస్టమ్స్ కమిషనరేట్ (ప్రివెంటివ్) అధికారుల సహాయంతో అంబాపురం పంచాయతీలోని నమోదుకాని ప్రాంగణాలలో అధికారులు సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేకుండా భారతీయ మూలం సిగరెట్లు మరియు ఖైనీ (స్పిట్ టొబాకో) అక్రమ నిల్వ మరియు అక్రమ వ్యాపారం చేస్తున్నట్లు తద్వారా పన్ను చెల్లింపును ఎగవేసినట్లు గుర్తించారు. అధికారులు తనిఖీలు అనంతరం, ఆ ప్రాంగణంలో గణనీయమైన మొత్తంలో భారతీయ మూలం సిగరెట్లు నిల్వ ఉన్నట్లు తేలింది. 102 హెచ్.డి.పి.ఇ సంచుల్లో 25.38 లక్షల జి టి పి ఎల్ విమల్, గోల్డ్ విమల్, గోల్డ్ ఫ్లేక్ మరియు పారిస్ సిగరెట్ స్టిక్కులు కలిగి ఉన్నట్లు కనుగొన్నారు.వీటి విలువ రూ. 96.82 లక్షలు వుంటుందని కమిషనర్ వెల్లడించారు. అంతే కాకుండా 23 హెచ్ డి పి ఇ సంచుల్లో 46,000 పౌచ్‌ల స్పిట్ టొబాకో (ఖైనీ) వున్నట్లు గుర్తించారు. దీని విలువ 3.68 లక్షలు గా అంచనా వేసారు. దాడి విషయం చుట్టుపక్కల తెలిసినప్పటికీ సిగరెట్లు దాచిన యజమాని కానీ ప్రాంగణ అద్దెదారుడు కానీ అక్కడకు రాలేదు. చట్టబద్ధమైన కొనుగోలును రుజువు చేసే ఇన్‌వాయిస్‌లను అక్కడ ఎవరూ సమర్పించలేకపోయారు. సరైన ఇన్‌వాయిస్ మరియు ఇ-వే బిల్లు లేకపోవడం వల్ల ప్రభుత్వానికి వర్తించే పన్నుల ఎగవేత సూచించబడింది. సాయంత్రం వరకు సోదాలు జరిగాయి. ముఖ్యంగా, స్వాధీనం చేసుకున్న సిగరెట్ ప్యాకేజీలలో అవసరమైన గుర్తులు, తయారీ తేదీ మరియు/లేదా గడువు తేదీ లేకపోవడం మిగతా 3వ పేజీలో

## మాల మహానాడు నాయకుడు రామ్మూర్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

**మల్కాజ్‌గిరి పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పైన భౌతికంగా, వ్యక్తిగతంగా రాజ్యాంగానికి విరుద్ధంగా మాట్లాడిన మాల మహానాడు నాయకుడు పసుల రామ్మూర్తి పై చర్యలు తీసుకోవాలని ఆదివారం మల్కాజిగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పైన భౌతిక దాడులు చేసి కొట్టి చంపమని ప్రజలను రెచ్చగొడుతూ సంఘ విద్రోహ శక్తులలాగా మాల మహానాడు నాయకుడు మాట్లాడటం రాజ్యాంగ విరుద్ధమని,ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపిన వారిని ఈ దేశం నుండి బహిష్కరించాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తులను, మేధావులను,ప్రజాస్వామ్య వాదులను తప్పుబడుతూ మాట్లాడడంపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని పోలీసు అధికారులను కోరడం జరిగింది. ఇలాంటి వ్యక్తులపై రాష్ట్ర ప్రభుత్వం,పోలీసులు చర్యలు తీసుకోకపోతే జరగబోయే పరిణామాలకు పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా వీరి పైన ఫిర్యాదు చేస్తున్నామని వెంటనే ముఖ్యమంత్రి, డిజిపి స్పందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జాతీయ నాయకులు తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, వికలాంగుల హక్కుల నాయకులు వినయ్, ఎమ్మార్పీఎస్ నాయకులు సందిగిరి నర్సింగ్ రావు ,కరెంటు శీను, రామచెర్ల నర్సింగ్, సీనియర్ రిపోర్టర్ మనోహర్, జి కృష్ణ, కే చందర్,ఆర్ గణేష్, పి ప్రభాకర్, రాజు,చందర్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హరిత సాయిని అభినందించిన మంత్రి నారా లోకేష్



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఏడాది సెప్టెంబర్ లో నిర్వహించిన తెలుగు టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలో రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకును సాధించిన మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం కు చెందిన ఆరాధ్యుల హరిత సాయిని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అభినందించారు. ఈ మేరకు ఆదివారం హరిత సాయి నగరానికి చెందిన మాధవి టైప్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ పి మురళీ తో కలిసి మంత్రి నారా లోకేష్ ను తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు టైప్ రైటింగ్ లోయర్ గ్రేడ్ పరీక్షలో హరిత సాయి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించడం అభినందనీయమని మంత్రి లోకేష్ కొనియాడారు. హరిత సాయికి టైప్ రైటింగ్ లో చక్కని శిక్షణ ఇచ్చిన టైప్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ పి.మురళీని మంత్రి లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు.

## మంత్రి లోకేష్‌కు వివేకానందుని జీవిత చరిత్ర పుస్తకం అందజేత



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** ఉండవల్లిలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నివాస గృహంలో ఆదివారం మంత్రి లోకేష్ ను పెదవడ్లపూడి మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్– పద్మలత దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. టీడీపీ సభ్యత నమోదు కోటి 52 లక్షలకు చేరుకొని దేశంలో సభ్యత నమోదులో టీడీపీ రికార్డు సాధించడానికి కృషి చేసిన మంత్రి లోకేష్ ను వారు అభినందించారు. ఈ సందర్భంగా లోకేష్ కు అన్నే దంపతులు వివేకానందుని జీవిత చరిత్ర పుస్తకం అందజేశారు. టీడీపీ నాయకులు అన్నే నంద కిషోర్, బోయపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**జల వనరులు ప్రాజెక్టుల అధ్యయనకారులు లక్ష్మీనారాయణ**



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భారీ, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల న్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జల వనరుల ప్రాజెక్టుల అధ్యయనకారులు, ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి అధ్యయన వేదిక కన్వీనర్ టి. లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఈనెల 19వ తేదీన జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో గుంటూరులో ఆంధ్రప్రదేశ్ లో నీటిపారుదల ప్రాజెక్టులు – ప్రస్తుత పరిస్థితి అనే అంశంపై జరిగిన చర్చా గోష్టికి జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. టి. లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో కరువు పీడిత రాయలసీమ ప్రాంతంలోని హంద్రీనీవా, గాలేరు నగరి, తెలుగు గంగ, ప్రకాశం జిల్లాలోని వెలుగొండ, వెనుకబడిన ఉత్తరాంధ్రలోని వంశధార రెండవ దశ, తోటపల్లి బ్యారేజీ, వంశధార నాగవల్లి అనుసంధాన పథకం, ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టులకు అవసరమైన నిధులను కేటాయించి నిర్మాణం చేయుట ద్వారా దాదాపు 40 లక్షల ఎకరాలు సాగుదలకు వస్తుందని, దీనికి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించడం హర్షదాయకమన్నారు. బహుళార్ధ సాధక ప్రాజెక్టు అయిన పోలవరాన్ని 150 అడుగుల ఎత్తులో నిర్మించి, గరిష్ట స్థాయిలో నీటిని నింపినప్పుడే ప్రాజెక్ట్ నిర్దేశిత లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. ప్రస్తుతం వినియోగంలో ఉన్నటువంటి ప్రాజెక్టుల నిర్వహణపై గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం దృష్టి సారించకపోవడం వలన కాలువల వ్యవస్థ అధ్వాన్న స్థితిలో చేరాయని, అవసరమైన నిధులు కేటాయించి వచ్చే వర్షాకాలం నాటికి మరమ్మత్తులు చేయాలని కోరారు. గోదావరి బనకచర్ల అనుసంధాన పథకంపై విస్తృత చర్చకు అవకాశమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, నిపుణులు, ఉద్యమకారులు, రాజకీయ, రైతు సంఘాల ప్రతినిధులతో సమా వేశం నిర్వహించాలని సూచించారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా జలాలపై సమర్ధవంతంగా వాదనలు వినిపించడం ద్వారా బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ద్వారా సంక్రమించిన ఆంధ్రప్రదేశ్ నీటి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉన్నదని గుర్తు చేశారు. మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ ప్రజలకు భారంగా మారిందని, గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భారంగా మారకూడదన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు లభించే చిన్న చిన్న ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రుణభారంతో ఉన్న రాష్ట్రంలో గత ఏడు నెలల్లో 70 వేల కోట్లు అప్పు చేసి, ప్రతి నెలా 6 వేల కోట్లకు పైగా వడ్డీలు చెల్లిస్తున్న నేపథ్యంలో నదుల అనుసంధానం పేరుతో 90 వేల కోట్ల ఖర్చుతో గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలనుకోవడం సబబు కాదన్నారు. దీనికి బదులు 20వేల కోట్ల రూపాయలతో ఉత్తరాంధ్ర రాయల సీమలో కొనసాగుతున్న ప్రాజెక్టులను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో 1,13,000 చెరువులు ఉన్నాయని, వేలాది కిలోమీటర్ల నీటి కాలువలు ఉన్నాయని, వీటిలో పూడిక తీసి నీటి నిల్వలను పెంచగలిగితే లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించగల మన్నారు. ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిసర్ల కృష్ణమూర్తి నాయుడు ప్రసంగిస్తూ ఉత్తరాంధ్రలో 27,000 చెరువులు ఉన్నాయని, వీటిలో వందలాది చెరువులు ఆక్రమణలకు గురైనాయని, గత నాలుగు దశాబ్దాల క్రితం ప్రారంభించిన నీటిపారుదల ప్రాజెక్టులు ఇంకా పూర్తి కాలేదన్నారు. ఉత్తరాంధ్ర వలసలకు వేదికగా మారిందని, కేవలం 3000 కోట్లు ఖర్చు చేస్తే ఉత్తరాంధ్రలో నీటిపారుదల ప్రాజెక్టులన్నీ పూర్తవుతా యన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షులు వై. కేశవరావు ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ లో గత ఐదు సంవత్సరాల కాలంలో నీటిపారుదల ప్రాజెక్టుల కేటాయింపులలో 52% మాత్రమే ఖర్చు చేసినారని, నేటి ప్రభుత్వం బడ్జెట్లో 15 వేల కోట్ల కేటాయించిన ఒక్క కోటి కూడా విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా ఉత్పత్తులు పెరిగి, సంపద సృష్టి జరిగి ప్రభుత్వాల ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఈ చర్చా గోష్టిలో ప్రొఫెసర్ డి ఏ ఆర్ సుబ్రహ్మణ్యం, ఉమ్మడి గుంటూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లూరి శ్రీనివాసరావు, హైకోర్టు అడ్వకేట్ నర్రా శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఏవి పటేల్, నేస్తం సహ వ్యవస్థాపకులు టి. ధనుంజయ రెడ్డి, వంశధార సాధన సమితి ప్రెసిడెంట్ ఎస్వీవీ ప్రసాద రావు తదితరులు ప్రసంగించారు.

## రజక విద్య సేవా సంఘం డైరీను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రజక ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో రజక విద్య సేవా సంఘం యొక్క డైరీలను గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ సభ్యురాలు గళ్ళా మాధవి ఆదివారం తన కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద, మధ్య తరగతి రజక విద్యార్థులకు నగదు ప్రోత్సహక బహుమతులు ఇవ్వడమే గాక, విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక ఇవ్వడమే ముఖ్య ధ్యేయంగా విద్యా సేవా సంఘాన్ని ఏర్పాటుచేశారని, వీరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు, ఇటువంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఎమ్మెల్యే గళ్ళ మాధవి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో రజక విద్యా పరిషత్ వ్యవస్థాపకులు అమృతలూరు సుబ్బారావు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రజక ఉద్యోగస్తుల సంఘం (అడహాక్) జనరల్ సెక్రెటరీ పొదిలి దుర్గాప్రసాద్ , ఉపాధ్యక్షులు వేంపాటి పాపారావు , ఎనుముల మల్లికార్జున రావు ట్రెజరర్ పునుగుబాటి సత్యనారాయణ చాగంటిపాటి శివప్రసాద్ జమ్ముల శ్రీనివాసరావు గోవాడ అంకమ్మరావు దన్నవరపు స్వామి కొండలు చాగంటిపాటి పద్మావతి రజక భవన్ పగడాల సాంబశివరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నియోజకవర్గ రెడ్ల ఆత్మీయ సమ్మేళనం





**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** యోగి వేమన జయంతి పురస్కరించుకొని రెడ్డి సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం తాడేపల్లి ఆశ్రమం రోడ్డు లోని కీర్తిశేషులు కళ్ళం రత్తారెడ్డి –తులశమ్మ రెడ్ల సత్రం ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి నియోజకవర్గ రెడ్డి కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి సామాజిక వర్గ ఆత్మీయ సమ్మేళనం నిర్వహణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ... మంగళగిరి నియోజకవర్గం రెడ్డి సంక్షేమ సంఘాన్ని త్వరలో ప్రారంభిస్తామని, తద్వారా రెడ్లలో వెనకబడి ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా, విద్యా పరంగా అన్ని విధాలుగా సంఘం తోడ్పడుతుందన్నారు. అన్ని కులాల్లో ఉన్న విధంగానే రెడ్ల కులంలో కూడా ఐక్యత పెంపొందించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, గాదె నాగిరెడ్డి ,భీమిరెడ్డి శివారెడ్డి, కళ్ళం సుబ్బారెడ్డి, బుర్రముక్కు ధర్మారెడ్డి, టిడిపి పార్టీ సీనియర్ నాయకుడు మేక పుల్లారెడ్డి, తెలుగు రైతు గుంటూరు జిల్లా అధ్యక్షుడు కళ్ళం రాజశేఖర్ రెడ్డి, బిజెపి యూ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండ నవనీత్ కృష్ణారెడ్డి , బుర్రముక్కు రాజేష్ రెడ్డి,కళ్ళం అరవింద్ రెడ్డి, మేక అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద ఎజెండాను దేశంలో అమలుపరుస్తుంది

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిస్తీ అవాజ్ నూతన కమిటీ ఎన్నిక



**గుంటూరు మేజర్ న్యూస్ :** ఆవాజ్ కమిటీ గుంటూరు జిల్లా విస్తృతస్థాయి సమావేశం పాత గుంటూరు సిఐటియు ఆఫీసు నందు జిల్లా అధ్యక్షులు ఎస్ కె. భాష అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ చిస్తీ, లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు నళినీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిస్తీ మాట్లాడుతూ దేశంలో మూడవసారి అధికారంలో వచ్చిన ఎన్డీఏ కూటమి (బిజెపి )ప్రభుత్వం తన మతోన్మాద ఎజెండా అమలుపరచడంలో పూర్తి మెజార్టీ సాధించనప్పటికీ ఎక్కడ తగ్గడం లేదని దీనిని ఎదుర్కోవడం కోసం దేశవ్యాప్తంగా లౌకిక శక్తులను కలుపుకొని మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే మార్గమని ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆవాజ్ నిరంతరం కృషి చేస్తుందని అదే సందర్భంలో రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా మైనారిటీలకు ఇచ్చిన ప్రత్యేకమైన హామీలు సూపర్ 10 అమలు కోసం గట్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అందుకు ఆవాజ్ నిర్మాణాత్మకంగా బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు నళినీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి చాపకింద నీరులా జనసేనను అడ్డుపెట్టుకొని తన మతోన్మాద జెండాను అమలు పరచాలని చూస్తుందని దీనికి వ్యతిరేకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు . అంబేద్కర్ ను అవమాన పరుస్తూ అమిత్ షా పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగం పట్ల వాళ్ళ వైఖరి మతోన్మాదం పట్ల వాళ్ల నిబద్ధతకు నిదర్శనమని రాజ్యాంగమే ప్రమాదంలో పడిందని దీని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశంలో ఉన్న ప్రతి పౌరుడికి ఉందని అన్నారు. చట్టసభల్లో సామాన్యుల గొంతుకగా ఉన్నటువంటి పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావుని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర్భంగా 12 మందితో నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా మహమూద్ సుభాని, ఎస్ కె.భాషలను ఎన్నుకున్నారు.

## అన్ని జిల్లాల గ్రంథాలయ ఛైర్మన్లను సైతం తొలగిస్తూ నిర్ణయం

గుంటూరు, మేజర్ న్యూస్ : ఏపీ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్, సభ్యులను తొలగించింది. అదే విధంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల గ్రంథాలయ ఛైర్మన్లను సైతం తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. త్వరలోనే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే అవకాశాలు ఉండటంతో.. గత వైసీపీ ప్రభుత్వంలో నియమించిన వీరందరినీ తొలగించినట్టు తెలుస్తోంది.

## పల్నాడు జిల్లాలో ఇద్దరు వీఆర్వోలపై లసస్పెన్షన్ వేటు

నరసరావుపేట, మేజర్ న్యూస్ : విధుల్లో నిర్లక్ష్యం,అవినీతి ఆరోపణలు కారణంగా యడ్లపాడు 1 వీఆర్వో మహబూబ్ సుబాని,బొల్లాపల్లి మండలం సరికొండపాలెం వీఆర్వో రవి నాయక్‌లను సస్పెండ్ సరికొండపాలెం గ్రామంలో అసైన్డ్ భూములను తన కుటుంబ సభ్యుల పేరుతో ఆన్లైన్లో నమోదు చేసినట్లు వీఆర్వో చేసినట్లు వీఆర్వో రవి నాయక్ పై అభియోగాలు ఉన్నాయి. ఈ ఇద్దరు వీఆర్వో లను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ.

# రిజిస్ట్రేషన్ కావాలంటే చేయి తడపాల్సిందే..!!

(మొదటి పేజీ తరువాయి)

గుంజుతూ ప్రజల జేబులు ఖాళీ చేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో సాగుతున్న అవినీతి బాగోతం పై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. జిల్లా కేంద్రాలైన గుంటూరు, తెనాలి డివిజన్ నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్లు ప్రతి పనికి ఓ రేటు నిర్ణయించి దండుకుంటున్నారు. ఇదే పరిస్థితి మంగళగిరి, గుంటూరు, పొన్నూరు, నకరికల్లు, రొంపిచర్ల ప్రాంతాల్లో జరుగుతోంది. పనిని బట్టి లంచాలు అందజేస్తే ఎటువంటి భూమికైనా, ఎలాంటి ఖాళీ స్థలానికి అయినా రిజిస్టర్ చేసే ఘనులు ఇక్కడ ఉన్నారు. ఇక మాచర్ల, గురజాల మంగళగిరి గుంటూరు, తెనాలి పట్టణాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. ఇక్కడ స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లు, ఈసీ, నకలు డాక్యుమెంటు కాపీలు ఇవ్వడం వంటి పనులు జరుగుతుంటాయి. ఇందు లో ప్రతి పనికి కచ్చితమైన నిబంధనలు ఉన్నాయి. కానీ అవేవీ అమలు కావడం లేదు. రిజిస్ట్రార్ కార్యా లయాల్లో పని చేస్తున్న సిబ్బంది లంచం ఇవ్వకుంటే ఏ పనీ చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**చేయి తడిపితేనే రిజిస్ట్రేషన్**

నరసరావుపేట, గుంటూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చేయి తడపందే ఏ పనీ చేయడం లేదు. భూములు, స్థలాలు, ఇళ్లరిజిస్ట్రేషన్‌కు రూ.లక్షకు రూ.3 వేలవంతున రేటు నిర్ణయించి వసూలు చేస్తున్నట్లువిమర్శలున్నాయి. అంతా దళారుల ద్వారానే సబ్ రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది ఈ వ్యవహారం నడుస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డాక్యుమెంటు విలువ పెరిగేకొద్దీ మామూళ్లు కూడా పెంచి గుంజుతున్నట్లు తెలుస్తోంది. స్థలాల రిజిస్ట్రేషన్లలో ఒక్కో ప్లాటుకు రూ. 5 వేల నుండి రూ.7 వేల వరకు వసూలు చేస్తున్నట్లు విమర్శలున్నాయి. నాన్ అప్రూవల్ లే అవుట్లలో ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలంటే రూ.8 వేల నుంచి రూ.12 వేల వరకు దండుకుంటున్నట్లు ఆరోపణ లున్నాయి. ఇలా ప్రతి నెలా రూ. లక్షలు ఆర్జిస్తున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లోలో ఉన్న సబ్ రిజిస్టార్లు ఎంతమంది నిత్యం తాము గుంజుతున్న లంచాల నుంచి కొంత పర్సంటేజీని జిల్లా కార్యాలయానికి ముట్ట చెప్పడంతో అక్కడ అధికారులు మిన్నకుండి పోతున్నారు.

**కాసులు కురిపిస్తున్న ఈసీ**

ఆస్తుల లావాదేవీల్లో ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) కీలకం. దీని కోసం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని రూ.220 ఫీజు చెల్లించాలి. అయితే.. పలు మండల, నియోజకవర్గ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈసీ కావాలంటే రూ.500 చెల్లించాల్సిందే. అత్యవసరంగా ఈసీ కావాలంటే రూ.2వేలు వంతున కూడా అక్కడున్న డాక్యుమెంట్ రైటర్లు, బ్రోకర్లు చెవులు పిండి వసూలుచేస్తున్నారు. .లేకపోతే ఈసీ రాదు. సర్వర్ పని చేయడం లేదని కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని పలువురువాపోతున్నారు. దీంతో చేసేదేమీ లేక అడిగినంతఇస్తున్నామని కొంతమంది ప్రజలు చెబుతున్నారు.

**ఫీజు రూ.10 .. అదనంగా మరో రూ.120**

సబ్ రిజిస్టర్ కార్యాలయంలో కొన్ని సర్టిఫికెట్లకు ప్రభుత్వానికి చెల్లించే ఫీజు రూ.10 అయితే అధికారులకు అదనంగా మరో రూ.120 ఇచ్చుకోవాలి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇచ్చే మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికెట్ల జారీలో ఈ వ్యవహారం నడుస్తోంది. పెదకూరపాడు, చిలకలూరిపేట, సత్తెనపల్లి గురజాల వంటి పట్టణాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పలువురు మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికెట్ల కోసం వెళ్తున్నారు. బ్యాంకు రుణాలకు, ఇతర ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికెట్లు అవసరం. నిబంధనల ప్రకారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రూ.10 ఫీజు చెల్లించాలి. కానీ మార్కెట్ వాల్యుయేషన్ సర్టిఫికెట్ కావాలంటే రూ.120 నుంచిరూ.150 వరకు వసూలు చేస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.

**నిబంధనలకు పాతర**

ప్రభుత్వ రిజిస్ట్రేషన్ల నిబంధనలకు కొంతమంది సబ్ రిజిస్టర్‌లు పాతరేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లు చేస్తున్న. దాఖలాలు లేవు. భూములు,స్థలాలు,ఇళ్లడాక్యుమెంట్లు, చలానాలు పరిశీలన కూడా సక్రమంగా ఉండటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. రిజిస్ట్రేషన్లు అడ్డగోలుగాచేస్తున్నారు. డాక్యుమెంటు విలువ మీద దండిగా మామూళ్లు వసూలు చేస్తున్నారు. జిల్లాలోని అనేక సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో . దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్న దాఖలాలు. మచ్చుకైనా కనిపించడం లేదు, ఆయా సబ్ రిజిస్టర్ కార్యాలయంలోని అధికారులే బయట బ్రోకర్లను నియమించుకుంటున్నార నటంలో ఎలాంటి సందేహం లేదు.

**మితిమీరిన వసూళ్ల దందా**

గురజాల, మాచర్ల, వినుకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకరు లేదా ఇద్దరు డాక్యుమెంట్ రైటర్ కనుసన్నల్లో దందా సాగుతోందనే ఆరోపణలున్నాయి. ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల కు వెళితే ఫలానా డాక్యుమెంటు రైటర్‌ను కలవాలని సంబంధిత అధికారి నుంచి హుకుం జారీ అవుతుంది. దీంతో సదరు డాక్యుమెంటు రైటర్ ఒక్కో డాక్యుమెంటు రిజిస్ట్రేషన్‌కు రూ.10 వేల నుంచి రూ.20వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అటవీ భూములు, ప్రభుత్వ పోరంబోకు భూముల రిజిస్ట్రేషన్లకు రూ.50 వేల వరకు వసూలుచేస్తున్నట్లు సమాచారం. ఇక ఇళ్ల స్థలాలకైతే ఒక్కో ప్లాటుకు రూ.5వేలవంతుననసమర్పించుకోవాల్సిందేనని పలువురువాపోతున్నారు. అధికారి అండదండలు ఉండటంతో.. ఆ డాక్యుమెంటు రైటర్‌ల కాసుల దాహానికి అడ్డే లేకుండా పోయింది. వాళ్ల సిఫారసు లేకుంటే రిజిస్ట్రేషన్లు జరగడం లేదని ఆరోపణలు ఉన్నాయి దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాలని జిల్లా ప్రజానీకంకోరుతోంది.

**అక్కడ సెపరేటు**

నరసరావుపేట, చిలుకలూరిపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి మితిమీరి పోయిందన్న విమర్శలున్నాయి. జిల్లా కేంద్రంగా ఆవిర్భవించిన నరసరావుపేటలో అవినీతి జడలు విప్పుతోంది. అక్కడ రిజిస్ట్రేషన్లలో ఒక్కో దానికి ఒక్కో ధర నిర్ణయించారు. ఈ కార్యాలయంలో నిత్యం రిజిస్ట్రేషన్లు జరుగుతున్నందువల్ల అక్కడ పనిచేస్తున్న అధికారులకు కాసుల పంట పండుతోంది. భూములు, స్థలాలు, ఇళ్ల రిజిస్ట్రేషన్లకు సేల్‌డీడ్-7.5 ఫీజును ప్రభుత్వానికి చలానా చెల్లించాలి. కార్యాలయంలోని ఓ అధికారి ఏ సేల్ డీడ్‌కైనా సరే పది శాతం ఫీజు చెల్లించాల్సిందేనని రేటు నిర్ణయించారు. అంటే రూ.10లక్షలుడాక్యుమెంటు విలువ ఉంటే దళారులకు రూ.25వేలు మామూళ్ల రూపంలో ఇవ్వాలి. ప్రతి రోజూ ఇక్కడి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 20 వరకు రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. దీన్ని బట్టిఏస్థాయిలో ఇక్కడ లంచాలు గుంజుతున్నారో ఊహించవచ్చు.

## లలితా హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**పరీక్షలు, మందులు ఉచింతంగా పంపిణీ చేసిన హాస్పిటల్ నిర్వాహకులు**

**పక్షవాతం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి : డాక్టర్ పి.విజయ**




**గుంటూరు మేజర్ న్యూస్ :** లలితా హాస్పిటల్ గుంటూరు వారిచే సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. విజయ, సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు, సీనియర్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ విజయబాబుల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి, బ్రెయిన్ క్యాంప్ ను పెదకూరపాడు మండలం లింగంగుంట్ల లో నిర్వహించారు. ఈ క్యాంపు ను 200 మందికి పైగా సద్వినియోగం చేసుకుని వైద్య పరీక్షలు చేయించుకు న్నారు. ఈ క్యాంప్ నందు బిపి చెకప్, షుగర్ టెస్ట్, న్యూరాలజీ కన్సల్టేషన్, ఆప్తమలజీ కన్సల్టేషన్, ఈసీజీ, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించి, మందులు కూడా ఉచితంగా అందించారు. ఈ. క్యాంపులో ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ విజయ పక్షవాతం మీద అవగాహన కల్పించారు. పక్షవాతం లక్షణాలు, రిస్క్ ఫ్యాక్టర్స్, పక్షవాతం రాకుండా నివారణ చర్యల గురించి వివరించారు. అలాగే బిపి షుగర్ ఉన్నవారు తీసుకోవలసిన జాగ్రత్తలను అందరికీ అర్థమయ్యేలా చెప్పారు. పరిశుభ్రత గురించి విపులంగా వివరించారు.

ఈ క్యాంప్ లో న్యూరాలజిస్ట్ డాక్టర్ పి. విజయ, న్యూరోసర్జన్ డాక్టర్ ఎన్. శ్రీనివాసరావు, ఆప్తమలజిస్ట్ డాక్టర్ విజయబాబు, డాక్టర్ మాలతి, డాక్టర్ సతీష్ , డాక్టర్ యశ్వంత్ , లింగంగుంట్ల గ్రామ పెద్దలు, పార మెడికల్ స్టాఫ్, నర్సింగ్ స్టాఫ్, నర్సింగ్ కాలేజ్ స్టూడెంట్స్, ఫార్మసీ స్టూడెంట్స్, అడ్మిన్ స్టాఫ్ , హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జీవనం.. దుర్భరం

(మొదటి పేజీ తరువాయి)





కుల సర్టిఫికెట్లు ఇచ్చేవారని, ప్రభుత్వం ప్రకటించిన సమక్షేమ ఫలాలు కూడా అందివని, ప్రస్తుతం కుల సర్టిఫికెట్లు లేకపోవడంతో పిల్లలు బడికి వెళ్లడం లేదని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని వారు వాపోయారు. కొంతమందికి రేషన్ కార్డులు,పింఛనులు లేవని, డ్రైనేజీ వ్యవస్థ అసలు బాగోలేదని, దోమల బెడద ఎక్కువగా ఉందని వెల్లడించారు. గతంలో మా కాలనీలో ఒక చేతి పంపు మాత్రమే ఉండేదని, అనంతరం 20 సం. క్రితం వరల్డ్ విజన్ సంస్థ వారి సహకారంతో రెండో పంపుఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ఇకనైనా పాలకులు, అధికారులు అర్హులైన వారందరికీ, రేషన్ కార్డులు, పింఛనులు, ఇళ్ల స్థలాలు పెంచవలసినది గాబుడగ జంగాల కోరుతున్నారు.

# కోటి విలువైన సిగరెట్ల స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)

వల్ల వస్తువుల చట్టబద్ధతపై అనుమానం ఏర్పడింది. మరియు పారిస్ బ్రాండ్ సిగరెట్ల ఎం.అర్.పి చెల్లించవలసిన పన్నుల కంటే తక్కువగా ఉంటుంది. ఈ ఫలితాల కారణంగా, గుంటూరు కమిషనరేట్‌లోని యాంటీ-ఎవేషన్ అధికారులు కోటి రూపాయల విలువైన సిగరెట్లు మరియు స్పిట్ టొబాకో (ఖైనీ) సరుకులను స్వాధీనం చేసుకున్నారు, ఈ వస్తువులను చట్టవిరుద్ధంగా రవాణా చేసి, మరింత అక్రమ వ్యాపారం కోసం నిల్వ చేశారనే సహేతుకమైన నమ్మకంతో సిగరెట్లు స్వాధీన పరచుకుని, దర్యాప్తు చేస్తున్నారు. గుంటూరు సిజీస్టి కమిషనరేట్ జి ఎస్ టి పన్ను చట్టాలను అమలు చేయడానికి, సమ్మతిని నిర్ధారించుకోవడానికి 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 5.67 కోట్లు మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ. 4.17 కోట్ల విలువైన అక్రమ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కమిషనర్ తెలిపారు.

# గుంటూరులో కొకైన్ కలకలం

- ఏపీలో తొలి కొకైన్ కేసు నమోదు
- 8.5 గ్రాముల కొకైన్ సీజ్ చేసిన ఎక్సైజ్ శాఖ
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- గ్రాము కొకైన్ సుమారు 6వేలకు అమ్మకం



**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరులో కొకైన్ రవాణాతో పాటు అమ్మకాలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులు నిఘా వేసి నిందితులను పట్టుకోవడంతోపాటు 8.5 గ్రాముల కొకైన్ ను స్వాధీనం చేసుకొన్నారు. రాష్ట్రంలోని గుంటూరు జిల్లాలో కొకైన్ అనే మాదకద్రవ్యాన్ని అమ్మకా లు చేపడుతూ దొరికిన తొలి కేసుగా ఆంధ్రప్రదేశ్ లో గుంటూరు ఘటన సంచలనం రేపింది. ఇప్పటివరకు గంజాయి ఇలాంటి పదార్థాలు ద్రవ రూపంలోనూ ఘన రూపంలోనూ సరఫరా చేయడంతో పాటు అమ్మకాలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు కొన్ని ఘటనలలో నిందితులను అరెస్టు చేశారు. ఈ నిందితులకు బెంగళూరు హైదరాబాద్ ఇలాంటి ప్రాంతాలతో సంబంధాలు ఉన్నట్లు గతంలోనే కనుగొన్నారు. ఇప్పుడు ఈ కొకైన్ ఘటన జిల్లాలను రాష్ట్రంలోనూ సంచలన వేపడంతోపాటు పోలీసు వ్యవస్థను ప్రశ్నించినట్లయ్యింది.

**రోజువారీ తనిఖీలలోనే అనుమానపు అడుగులు...**

ఇన్నాళ్లు గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డ యువత, ఇప్పుడు కొకైన్ వాడే స్థాయికి వెళ్లటంపై అందరూ షాక్ కు గురయ్యారు. రోజువారీ తనిఖీలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ముగ్గురు వ్యక్తులు కొకైన్ అమ్ముతున్నట్లు సమాచారం అందిందని. దీంతో నగరంలోని శ్యామలానగర్ వారి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో పోలీసుల విచారణ తమరు శైలిలో చేపట్టి సమాచారం రాబట్టినట్లు అధికారులు తెలిపారు. అనుమానితులను విచారించగా వారి వద్ద కొకైన్ ప్యాకెట్స్ లభించాయి. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ వేగవంతం చేసిన పోలీసులకు అసలు విషయం బయటపడింది. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాసులు విలేకరులతోమాట్లాడుతూ నిందితులను పట్టుకుని, కొకైన్ ప్యాకెట్స్ ను స్వాధీనం చేసుకున్నాక రాష్ట్రంలో తొలి కొకైన్ కేసుగా నమోదు చేశామని తెలిపారు. నగరంలో ఒక్క గ్రామ్ కొకైన్ ను 3 వేల నుంచి 6వేల రూపాయల వరకు అమ్మకాలు చేస్తున్నారని తమ విచారణలో బయటపడిందన్నారు. నల్లచెరువు కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఈ మాదక ద్రవ్యాలను నగరంలో అమ్మకాలు చేస్తున్నారని, 7 ప్యాకెట్లల్లో 8.5 గ్రాముల కొకైన్ ను సీజ్ చేశామని డి సి కే శ్రీనివాసులు వెల్లడించారు.

**పక్కా ప్రణాళికతోనే ముగ్గురి అరెస్టులు...**

గుంటూరు జిల్లాలో గత 40 రోజులుగా గంజా. నార్కోటిక్ డ్రగ్స్ నేరాలపై నిఘా ఉంచామని, పక్క ప్రణాళికతోనే ఈ అరెస్టులు జరిగాయని వారు వెల్లడించారు.గుంటూరు నగరానికి చెందిన షేక్ దాదావాలి, షేక్ ఖాసిం, షేక్ సమీర్ బాజీలపై తమకు ఉన్న ముందస్తు సమాచారం మేరకు పక్కా ప్రణాళికతో గుంటూరు 2 ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సిబ్బంది రవీంద్ర నగర్ నుంచి శ్యామల నగర్ వెళ్లే రోడ్ లో తనిఖీ నిర్వహించగా ముగ్గురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో ఒక బైక్ ని పార్కింగ్ చేసుకొని ఉన్నారని, పోలీసుల వాహనం చూసి తడబడటంతో వారిని విచారించగా కొకైన్ ప్యాకెట్లు అమ్మటానికి ఇక్కడకి వచ్చామని తెలపడంతో అదు పులోకి తీసుకున్నామని తెలిపారు. పోలీస్ నిఘా వ్యవస్థలో ముఖ్యమైన 14500 నంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 8.5 గ్రాముల కొకైన్ తో పాటు. ఒక బైక్, మూడు సెల్ ఫోన్ లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం అరెస్ట్ చేసి, కోర్టు ద్వారా జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించమని కె. శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ కమీషనర్ ఎమ్. రవి కుమార్ రెడ్డి, ఆఫీసర్ వి. అరుణకుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఈ మారయ్య బాబు, ఇన్స్పెక్టర్ ఎమ్. ఏశోధర దేవి, సబ్ ఇన్స్పెక్టర్స్ పి ఆర్ కే మూర్తి, కే.సత్యనారాయణ, సిహెచ్. మాధవ, సిబ్బంది, పాల్గొన్నారు.

# విద్య, విజ్ఞానంతో పాటు విజయాలు సొంతం : ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

- స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత పంపిణీకి సిద్ధంగా యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ - 2025
- ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్, పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



**గుంటూరు మేజర్ న్యూస్ :** "ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం చదువొక్కటే" అన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాటలు అక్షర సత్యాలని శాసనమండలి సభ్యులు, స్పూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకే, "తల దించుకుని నన్ను చదువు – తల ఎత్తుకునేలా నిన్ను చేస్తా" అని పుస్తకాలు ఎళ్ళవేళలా విద్యార్థులను ప్రేరేపిస్తూ ఉంటాయని ఆయన తెలిపారు. స్పూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు అత్యంత ఉపయుక్తమైన యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ – 2025 పుస్తకాన్ని ఉచితంగా అందజేయాలన్న సంకల్పంతో అందుకోసం ఆన్‌లైన్‌లో ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌ను ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఆదివారం తన నివాసంలో జరిగిన ఒక కార్యక్రమంలో దీనికి సంబంధించిన పోస్టర్లను విద్యారంగ ప్రముఖులు, స్పూర్తి ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, "విద్యతో కేవలం విజ్ఞానం మాత్రమే కాదు, అద్భుతమైన విజయాలు సాధించవచ్చు. విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తును నిర్దేశించుకోవచ్చు. వారితో పాటు వారి కుటుంబ స్థితిగతులను మెరుగుపరుచుకోవచ్చు. విద్యార్థుల గౌరవాన్ని నిలబెట్టి, వారికి తగిన గుర్తింపును తెచ్చిపెట్టి, వారి జీవిత పయనంలో చక్కని మార్గదర్శిగా నిలిచేది ఒక్క చదువు మాత్రమే." అని వ్యాఖ్యానించారు. అందుకే చదువు లేనిదే భవిత లేదన్న వాస్తవాన్ని తెలుసుకుని ఎన్ని ఆటంకాలు ఎదురైనా కష్టపడి – ఇష్టపడి చదువును కొనసాగించాలని ఆయన విద్యార్థులను కోరారు. ఎందుకంటే, "ఎవరి తలరాతనైనా మార్చే శక్తి గల విద్యే విద్యార్థులకు నిజమైన ఆస్తి" అని ఆయన తన వ్యక్తిగత అభిప్రాయాన్ని వెల్లడించారు. అంతటి విలువైన విద్యను కేవలం పేదరికం వలన పొందలేకపోతే అంతకన్నా దురదృష్టం మరొకటి లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు చదవు"కొనడం" ఎంత కష్టమో బాగా తెలుసునని లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. కనుకనే పేదరికం చదువుకు అడ్డు కాకూడదనే సామాజిక స్పృహతో తన వంతుగా ఎంతో కొంత మేలు చేయాలన్న తలంపుతో.. స్పూర్తి ఫౌండేషన్ స్థాపించిన తద్వారా ఒక చిన్న ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగకరంగా యస్‌యస్‌సి న్యూ మోడల్ టెస్ట్ పేపర్ – 2025 పుస్తకాన్ని వారికి ఉచితంగా అందజేయాలని నిర్ణయించినట్లు లేళ్ళ అప్పిరెడ్డి చెప్పారు. దీనికి సంబంధించి పుస్తకం కావలసిన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పుస్తకం కావలసిన విద్యార్థులు స్పూర్తి ఫౌండేషన్ వెబ్‌సైట్‌లో దీని కోసం ప్రత్యేకంగా https://spoorthyfoundation.org రూపొందించిన ఈ లింక్‌లోని యాప్‌లో తమ పూర్తి వివరాలు నమోదు చేసుకుంటే వారికి తామే స్వయంగా పుస్తకాలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని ఆయన వివరించారు. తమ ఈ చిరు ప్రయత్నం కొందరి జీవితాల్లో అయినా పేదరికపు చిమ్మ చీకట్లు తొలగించే జ్ఞాన జ్యోతులు వెలిగిస్తే తమకంతే చాలునని ఆయన ప్రకటించారు. దీన్నొక సదవకాశంగా మలచుకుని, బాగా చదువుకుని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బందా రవీంద్రనాథ్, విశ్రాంత ప్రధానో పాధ్యాయులు డాక్టర్ పోలే ముత్యం, కంజుల సత్యనారాయణరెడ్డి, స్పూర్తి ఫౌండేషన్ కార్యదర్శి పి.ఎన్.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# పిన్నెల్లి బాధితులకు సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత : ఎమ్మెల్యే యరపతినేని

**మాచవరం, మేజర్ న్యూస్ :** ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకోవటమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాస రావు అన్నారు. మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన సయ్యద్ మయమున్నీసా ఇటీవల అనారోగ్యంతో హాస్పటల్లో చికిత్స పొందిన అనంతరం కుటుంబ ఆర్థికంగా ఇబ్బందులు పడటంతో వెంటనే భావితరాలకు సీఎం రిలీఫ్ ఫండ్కు రిఫర్ చేయగా 43,826 రూపాయల చెక్కును బాధితులకు నేరుగా అందజేశారు. అలాగే గురజాల నియోజకవర్గంలో మొత్తం 23 మంది బాధితులకు 41 లక్షల రూపాయల చెక్కులను అందజేశామని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపల్లి నన్ని, పిన్నెల్లి గ్రామ టిడిపి నాయకులు చింతపల్లి సుభాని రామిరెడ్డి పలు గ్రామాల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# వామపక్ష పార్టీనేతల ఆధ్వర్యంలో నిరసన.. అమిత్ షా గోబ్యాక్ అంటూ నినాదాలు




**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకిస్తూ వామపక్ష పార్టీ నేతల ఆధ్వర్యంలో ఆదివారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు లో నిరసన కార్యక్రమం చేపట్టారు. గో బ్యాక్ అమిత్ షా అంటూ వామ పక్ష పార్టీ నేతలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్అంబేద్కర్ ను అవమానిస్తూ సాక్షాత్తూ పార్లమెంట్ ఆవరణలో ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. మనువాద సిద్ధాంతమే రాజ్యాం గంగా అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితులకు, గిరిజనులకు, మైనార్టీలకు, కార్మికులకు, రైతులకు ,మహిళలకు అనేక ప్రయోజనకరమైన చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని, అటువంటి రాజ్యాంగాన్ని తీసివేసి కార్పొరేట్లకు ప్రయోజనకరమైన చట్టాలు అమల్లోకి తీసుకువచ్చి మను వాద సిద్ధాంతాన్ని అమలు చేసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి అమిత్ షా పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడుతుంటే మన రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు మౌనంగా కూర్చున్నారని ఎద్దేవా చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం జాతీయ వనరులను, జాతీయ సంపదను కార్పొరేట్లు ఆదాని, అంబానీలకు కట్టబెడుతున్నారని విమర్శించారు. సీపీఐ పార్టీ మంగళగిరి ఏరియా నాయకులు కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను, వ్యవసాయ చట్టాలను మార్పులు చేసి కార్మికులకు ,రైతులకు తీవ్రమైన అన్యాయం చేసిందని తెలిపారు. సీపీఎం పార్టీ రూరల్ మండల కార్యదర్శి యు దుర్గారావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ పేరును అనేకమార్లు ఉచ్చరించడం కంటే దేవుని ప్రార్థిస్తే స్వర్గం ప్రాప్తిస్తుందని పార్లమెంట్ లో కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడడం రాజ్యాంగాన్ని అవమానించడమేనని అన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు చేయలేని బీజేపి కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కు తీవ్రమైన అన్యాయం చేసిందని, పోలవరం ప్రాజెక్టుకు, రాజధానికి నిధులు కేటాయించకుండా మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఆత్మకూరు ఒకటవ శాఖ కార్యదర్శి ఎన్ .శ్రీధర్ ,సిపిఐ రూరల్ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, సిపిఎం, సిపిఐ నాయకులు గడ్డం అజయ్ కుమార్, పంతగాని మరియదాసు,చిట్టేల జనార్ధనరావు, కొండలు, ఆనందం బాబ్జి,మణికంత, శర్మ,సురేష్, కిషోర్, గోలి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకురావాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



- హైదరాబాద్‌లోని టిస్-ఎస్ఈఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి
- విజ్ఞాన్స్‌లో ఘనంగా ముగిసిన కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్

విద్యార్థుల సామర్థ్యాలను ప్రపంచ స్థాయికి తీసుకువచ్చి ఉన్నత విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేయాలని హైదరాబాద్‌లోని టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్)- స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ స్టడీస్ (ఎస్ఈఎస్) చైర్‌పర్సన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అకాడమి ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, డీన్ పీసీఏఫ్, డీన్ ఏఏఏ, డీన్ ఐక్యూఏసీ, టిస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో "కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ ఆన్ హార్నెస్సింగ్ ద సైన్స్, టెక్నాలజీ అండ్ సొసైటీ రిలేషన్‌షిప్ ఫర్ మీనింగ్‌ఫుల్ హయ్యర్ ఎడ్యుకేషన్" అనే అంశంపై 3 రోజుల పాటు నిర్వహించిన వర్క్‌షాప్‌ను ఆదివారం ఘనంగా ముగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్‌లోని టిస్ - ఎస్ఈఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ రితేష్ ఖున్యాకరి మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీ మరియు సమాజం మధ్య సంబంధాన్ని సులభంగా అర్థం చేసుకోవడమే కాకుండా, ఇది ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రామాణికమైన మార్పులకు ఈ వర్క్‌షాప్ దోహదపడుతుందన్నారు. ఆధునిక సాంకేతికత, పరిష్కారాలు మరియు విద్యా విధానాలు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో, అవి విద్యార్థుల కోసం మరింత సమర్థవంతమైన, జ్ఞానంతో కూడిన ఉన్నత విద్యా విధానాలను రూపకల్పన చేయడానికి ఎలా ఉపయోగపడతాయో వివరించారు. ఈ వర్క్‌షాప్ సమాజంలో విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం యొక్క విస్తృత ప్రయోజనాలను వివరించడం, విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంచడం, అలాగే పరిశోధనా వాతావరణాన్ని మెరుగు పరచడం ద్వారా విద్యా రంగంలో నూతన మార్పులను ఆవిష్కరించడానికి ఉపయోగ పడుతుందన్నారు. సామాజిక అవసరాలకు అనుగుణంగా విద్యా విధానాల రూపకల్పన జరగాలన్నారు. సమాజానికి అవసరమైన నైపుణ్యాలు, టెక్నాలజీ సంబంధిత మార్పులను అధ్యాపకులు ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. ఉన్నత విద్యలో తరగతులు, కోర్సులు, రీసెర్చ్ కార్యక్రమాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా దగ్గర చేయాలన్నారు. విద్యార్థులు, అధ్యాపకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాలన్నారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత మరియు ఆవిష్కరణల ద్వారా మాత్రమే సామాజిక సమస్యలకు పరిష్కారాలను చూపెట్టగలమన్నారు. విద్యా సంస్థలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం తీసుకురావాలన్నారు. విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు సామాజిక అంశాలను పరిష్కరించడంలో శాస్త్ర విధానాలు ఎలా ఉపయోగపడతాయో నేర్పడం చాలా ముఖ్యమన్నారు. వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్ర-సాంకేతికత ఆధారిత ఆవిష్కరణలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. సమాజంలోని వివిధ వర్గాలను విద్యారంగంలో భాగస్వామ్యం చేయడం, సైన్స్ - టెక్నాలజీ ప్రయోజనాలను సామాన్య ప్రజలకు ఎలా ఉపయోగపడతాయో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. ముగింపు కార్యక్రమంలో హైదరాబాద్‌లోని టిస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అర్జున్ సేన్‌గుప్త, ముంబాయిలోని టిస్ సీనియర్ రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ రఫిఖ్ షేక్, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఏఎఫ్‌డీ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి క్రీడాకారులకు సత్కారం

**తెనాలి, మేజర్ న్యూస్ :** ఏపి స్టేట్ కిడ్స్ చాంపియన్ పోటీలలో కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి క్రీడాకారులు విభిన్న పథకాలు సాధించడం అభినందనీయమని రెట్టించిన ఉత్సాహంతో మరింతగా రాణించాలని గణేష్ యూత్ కన్వీనర్ వీరపల్లి మురలి పేర్కొన్నారు. విజేతలను ఆయన ఆదివారం అభినందించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో బోధిధర్మ, తైక్వాండో అకాడమీ, రాష్ట్ర తైక్వాండో అకాడమీ సంయుక్తంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఈనెల 11, 12, తేదీలలో, నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీలలో, 10, జిల్లాలకు చెందిన తైక్వాండో క్రీడాకారులు పాల్గొనగా, గుంటూరు జిల్లా తెనాలి బోస్ రోడ్ లోని కెఎస్ఆర్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు 24 మంది పోటీలలో పాల్గొన్నారు. క్రీడాకారులు తమదైన ప్రతిభ కనబరిచి 10 బంగారు పతకాలు, 9 వెండి పతకాలు, 5 కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కెఎస్ఆర్ తైక్వాండో అకాడమి కార్యాలయంలో విజేతల అభినందన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగలకుదురు గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం లు విజేతలను, వారిని తీర్చిదిద్దిన అకాడమి నిర్వాహకులను అభినందించారు. అకాడమి నిర్వాహకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ విజేతలందరు రెట్టించిన ఉత్సాహంతో మరి కొన్ని పోటీలలో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఐఎఫ్ఓఎస్ మధుబాబు



**దుర్గి, మేజర్ న్యూస్ :** దుర్గి మండలం అడిగొప్పులలో వేంచేసి ఉన్న నిధానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారి దేవస్థానానికి ఐ ఎఫ్ ఓ ఎస్ జి. మధుబాబు, డిప్యూటీ డైరెక్టర్, జి ఓ ఐ మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్సు, హైదరాబాద్ వారు సకుటుంబ సమేతముగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినారు. వారిని ఆలయ అధికారులు ఆలయ సాంప్రదాయాలతో స్వాగతం పలికి ఆలయ అర్చకులచే వేద మంత్రాలతో ఆశీర్వాచనం, అమ్మవారి శేష వస్త్రాలను బహూకరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా అరవపల్లి నవోదయం శ్రీ నిధానంపాటి శ్రీలక్ష్మిఅమ్మవారి గోశాలకు రూ. 1,00,116 /-లు విరాళంఅందజేసారని వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు పి. సైదమ్మభాయి, అసిస్టెంట్ కమీషనర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలియజేశారు.

# 41లక్షల రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ళ పట్టణ టిడిపి కార్యాలయంలో 41 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు బాధితులకు అందజేశారు. ఆరోగ్యం క్షీణించి ఆర్థిక స్తోమత లేక ప్రైవేటు వైద్యశాలకు వెళ్ళలేక ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని సహాయం కోసం ఎదురు చూసే వారికి సిఎం సహాయనిధి ఓ వరం లాంటిదని యరపతినేని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధిని, ఆరోగ్యాన్ని అటకెక్కించిన వైఎస్సార్ సీపీ సొంత ప్రయోజనాల కోసం ప్రభుత్వ ఖజానాను దారి మళ్ళించారని ఎమ్మెల్యే యరపతినేని మండి పడ్డారు. గతంలో రోగి శస్త్ర చికిత్సకు అవసరమైన నిధులు విడుదల అయ్యేవి కాదని, ప్రస్తుతం సిఎం సహాయ నిధి నుంచి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం పొందుతున్నారని చెప్పారు. గురజాల నియోజకవర్గంలో ఆదివారం 23 మందికి చెక్కులు అందించగా, అందులో దాచేపల్లికి చెందిన దాసరి కోటయ్య అనే బాలుడికి ఆపరేషన్ చేయించుకునేందుకు ముందస్తుగా (ఎల్.ఓ.సి) కింద అధిక మొత్తంలో పది లక్షల రూపాయలు సిఎం సహాయనిధి ద్వారా విడుదల కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

## కిమ్స్ శిఖర హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**1160 మందికి ఉచిత పరీక్షలు**



గుంటూరు, మేజర్ న్యూస్ : గురజాల వాస్తవ్యుడు తన సొంత ప్రజలకు అందుబాటులో ఉంటూ తన వంతు సాయం చేస్తు గుంటూరు పట్టణం నందు మెదడు, వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులుగా పేరుపొందిన డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతగాంచిన కిమ్స్ హాస్పిటల్స్ గుంటూరులో ఏర్పాటుచేసిన కిమ్స్ శిఖర హాస్పిటల్స్ తరఫున మన గురజాల పట్టణమునందుగల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరానికి 1160 మందికి పైగా వివిధ రకాల పరీక్షలు, ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు మెదడు, నరములు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులు, జనరల్ సమస్యలు, స్త్రీ సమస్యలు, చిన్నపిల్లల సమస్యలు, గ్యాస్ సమస్యలు, చెవి ముక్కు గొంతు సమస్యలు ఈ వైద్య శిబిరం నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఆదివారం గురజాలలో జరిగిన విలేకరుల సమావేశంలో డాక్టర్ చిట్టెం లక్ష్మణ్ మాట్లాడుతూ ఇది నేను పుట్టిన ఊరు, నేను చదువుకున్న బడి నా ఊరు నాకు ఎంతో ఇచ్చింది నేను నా ఊరిని ఎప్పటికీ మరువను ఈ ప్రాంత ప్రజలకి ఎప్పటికీ నేను రుణపడి ఉంటాను ఎటువంటి ఆరోగ్యపరమైన ఇబ్బంది కైనా మన గుంటూరు నగరంలో గల ఎంతో అత్యాధునిక వైద్య సేవలు , పరికరాలతో కిమ్స్ శిఖర హాస్పిటల్ పేరుతో అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని అలాగే ఎటువంటి క్లిష్టమైన వైద్యానికైనా హైదరాబాద్ వంటి నగరానికి వెళ్లకుండా గుంటూరు నగరం నందే వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ ప్రాంత ప్రజలకు ఉచితముగా ఓపి , వైద్య పరీక్షలపై సాధ్యమైనంతవరకు రాయితీలతో సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం నందు కిమ్స్ శిఖర హాస్పిటల్స్ యూనిట్ హెడ్ డాక్టర్ ముక్తార్ , సూపర్ స్పెషాలిటీ వైద్యులు , వైద్య బృందం, గురజాల ప్రాంత డి.ఎస్.పి జగదీష్ ఐపీఎస్ గారు, తాసిల్దార్ శ్రీనివాస్ , గురజాల మున్సిపల్ కమిషనర్ వైదియన్ శివన్నారాయణ , రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు , కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పెదవడ్లపూడిలో పూర్వ విద్యార్థుల సందడి

## చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పూర్వ విద్యార్థులు



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** పాఠశాల స్థాయి చిన్ననాటి మధురమైన తీపి జ్ఞాపకాలను మరోసారి గుర్తుకు తెచ్చుకుంటూ ఎంతో ఆనందంగా గడిపారు 1974-75 విద్యాసంవత్సరం బ్యాచ్ రేవేంద్రపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు.మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్‌లో ఆదివారం రేవేంద్రపాడు జడ్పీ హైస్కూల్లో 1974-75 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం, గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. 117 మంది విద్యార్థులకు గాను 50 మంది పూర్వ విద్యార్థులు సమ్మేళనంకు హాజరయ్యారు. 27 మంది విద్యార్థులు వివిధ కారణాలతో మరణించారు. తొలుత పూర్వ విద్యార్థులు రేవేంద్రపాడులో తాము విద్యనభ్యసించిన హైస్కూల్ ఆవరణలోని శ్రీ సరస్వతి దేవి అమ్మవారికి పూజలు నిర్వహించారు. తమతో విద్యను అభ్యసించి మరణించిన చిన్ననాటి మిత్రుల ఆత్మశాంతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రస్తుత హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు హృదయ రాజును పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. హైస్కూల్ లో సుమారు రూ. 1.75 లక్షల రూపాయల వ్యయంతో సైకిల్ స్టాండ్ నిర్మాణం చేపడతామని వారు హామీ ఇచ్చారు. అనంతరం పెదవడ్లపూడి డీబీఎన్ గార్డెన్‌లో వివిధ ఆటలు, పాటలతో ఒకరికి ఒకరు తమ చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. బాల్య మిత్రులుగా కలిసి, మెలిసి విద్యనభ్యసించి, తిరిగి 50 ఏళ్ల తర్వాత అమ్మమ్మ, తాతయ్యల వయసులో కలుసుకున్నామంటూ వారి, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ ఆనందోత్సవాలతో సమ్మేళనం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వెలగపూడి బ్రహ్మాజీ, గడ్డిపాటి శంకరరావు, ముసునూరి సత్యనారాయణ, సూరపనేని నాగేశ్వరరావు, సుందరి కుమారి, మన్నవ రమేష్, దొడ్డా శ్రీనివాసరావు, ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా నదిలో ఈతకు దిగిన యువకుడు గల్లంతు




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** తాడేపల్లి సీతానగరం ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది లో ఈతకు దిగిన ఓ యువకుడు గల్లంతు అయ్యాడు. తాడేపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు... విజయవాడ నగరానికి చెందిన చాట్ల బాలు (18) కూరగాయల మార్కెట్‌లో పనిచేస్తూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం సీతానగరం కృష్ణా నదిలో సరదాగా ఈతకు దిగిన బాలు నీటిలో మునిగిపోయి గల్లంతయ్యాడు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటనా ప్రాంతానికి చేరుకున్న తాడేపల్లి పోలీసులు కృష్ణానదిలో గల్లంతైన బాలును గజ ఈతగాళ్ల సహాయంతో వెలికి తీసేందుకు ప్రయత్నించారు. అయితే అప్పటికే చీకటి పడటంతో బాలు మృతదేహం వెలికి తీసేందుకు వీలుపడలేదు.సోమవారం ఉదయం బాలు మృతదేహాన్ని వెలికి తీసి పోస్ట్ మార్టం కు తరలించ నున్నట్లు తాడేపల్లి పోలీసులు తెలిపారు.

## మా-ఏపీలో గుర్తింపు కార్డ్‌లు జారీ



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక మూవీ ఆర్టిస్టు అసోసియెషన్ ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ కార్యాలయంలో ఆది వారం ఆయా విభాగాలకు చెందిన సినీ రంగ కార్మికులకు గుర్తింపు కార్డులను జారిచేసినట్లుగా సంస్థ వ్యవస్థాపకులు సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. గతంలో ఏశాఖలో ఎవరిదగ్గర పనిచేశారో ఆయా రంగాల సాంకేతిక నిపుణులు ఇచ్చిన అనుభవం సర్టిఫికెట్ల ఆధారంగా గుర్తిపు కార్డులను అందజేసినట్లుగా ఆయన పాత్రికేయులకు వివరాలు తెలియజేశారు. తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రకు చెందిన వివిధ శాఖల్లో పనిచేస్తున్న సినీ కార్మికుల అభ్యర్ధన మేరకు "మా–ఏపి" గుర్తుంపు కార్డులను జారిచేసినట్లుగా పేర్కొన్నారు పట్టణానికి చెందిన, బోటిక్ సెంటర్ యజమాని పట్నాల పార్వతిని కాస్ట్యుమ్ డిజైనర్ గా సినీ రంగానికి పరిచయం చేసినట్లు దిలీప్ రాజా తెలిపారు.

## నేటి నుండి పశువైద్య శిబిరాలు



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** మండలంలో పశు ఆరోగ్య శిబిరాలను సోమవారం నుంచి నిర్వహిస్తున్నట్లు పశువైద్యాధికారి శివాజీ తెలిపారు. ఈనెల 31 వరకు శిబిరాలు ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ శిబిరాల్లో పెద్ద పశువులు లేగ దూడలు గొర్రెలు మేకలు కు నట్టలు నిర్ధారణ మందులు ఇవ్వబడును అన్నారు. వివిధ రకాల గర్భకోశ వ్యాధులకు చికిత్స చేయబడును గొర్రెలు మేకలకు బొబ్బ జబ్బు రాకుండా ఉచితంగా టీకాలు చేయబడును అని అన్నారు.

## ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి : సర్పంచ్ సాంబశివరావు



మాచవరం మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కు భారతరత్న ఇవ్వాలని పిల్లుట్ల సర్పంచ్ ఎల్ శివ పార్వతి సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో తానో సంపాదిస్తున్నారని ఆయన అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన ప్రజలకు తినడానికి తిండి కట్టుకోవడానికి దుస్తులు ఉండటానికి ఇల్లు అందాలని ఆయన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారు అని ఆయన అన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రాజు, టిడిపి మండల కార్యదర్శి ఖాజావలి, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, బడుగులు శ్రీను, మాజీ ఎంపీపీ అతి సరోజినీ శ్రీనివాస రావు, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా కొనసాగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు






**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళగిరి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ప్రీమియర్ లీగ్ పోటీలు ఎనిమిదోవ రోజు ఉత్సాహభరితంగా కొన సాగాయి. క్రీడాకారులతో పాటు పోటీలను వీక్షించేందుకు వచ్చిన క్రీడాభిమానులతో స్టేడియం సందడిగా కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది క్రికెట్ పోటీలను తిలకించారు. కడప వర్సెస్ తూర్పుగోదావరి మధ్య జరిగిన మ్యాచ్‌లో కడప జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 106 పరుగులు

### ఎనిమిదోవ రోజు విజయం సాధించిన కడప, కృష్ణా జిల్లా జట్లు

చేసింది. అనంతరం 107 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ చేపట్టిన తూర్పుగోదావరి జట్టు 14.4 ఓవర్లలో 75 పరుగులు చేసి ఆల్ అవుట్ అవ్వడంతో కడప జట్టు 31 పరుగుల తేడాతో విజయం సాధించింది. నాలుగు ఓవర్లలో 18 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీసిన షేక్ ఆరిఫ్ బాషా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గెలుచుకున్నారు. మధ్యాహ్నం కృష్ణా వర్సెస్ చిత్తూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కృష్ణా జట్టు నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 9 వికెట్ల నష్టానికి గాను 152 పరుగులు చేసింది. అనంతరం 153 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 16.5 ఓవర్లలోనే 155 పరుగులు చేసి విజయం సాధించింది. 21 పరుగులు ఇచ్చి రెండు వికెట్లు తీసిన ఎం శ్రీను మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ సొంతం చేసుకున్నారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఇద్దరికీ పట్టణ తెలుగు యువత అధ్యక్షులు భోగి వినోద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి సహకారంతో ఒక్కొక్కరికీ రూ 10 వేలు చొప్పున నగదు బహుమతి అందజేశారు.

# అమిత్‌షా వ్యాఖ్యలకు వామపక్ష నేతల నిరసన



**మంగళగిరి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పదవీ ప్రమాణ స్వీకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పై చేసిన సంగతి గుర్తు లేదా అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య ప్రశ్నించారు. ఆదివారం మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి వచ్చిన అమిత్ షా గో బ్యాక్ అంటూ సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్, ప్రజాతంత్ర వాదులు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంటు సాక్షిగా అవహేళనగా మాట్లాడిన అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ దేశాలు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కొనియాడుతుంటే కేంద్ర హెూంమంత్రి అమిత్ షా భారతదేశంలో మాత్రం అవమాన పరుస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇస్తుంటే రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ని రాష్ట్రానికి ఆహ్వానించడం ఏమిటని ప్రశ్నించారు. కేవలం విందులు, వినోదాల కోసం అమిత్ షా పర్యటన రాష్ట్రంలో కొనసాగుతుందని తిరుపతయ్య ఎద్దేవా చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వివి జవహర్ లాల్ మాట్లాడుతూ దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచి బిజెపి ప్రభుత్వ మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి మోడీ, అమిత్ షాలు కుట్ర పన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని అన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తున్న కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వక పోగా అప్పుల ఇస్తూ ఆంధ్ర రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తుందని విమర్శించారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ,పంతగాని మరియదాసు, కాబోతు ఈశ్వరరావు, ఉయ్యాల సత్యనారాయణ, గోహార్ జానీ, కే నరసింహారావు, బాపనపల్లి శంకర్రావు, సిపిఎం నాయకులు ఎస్ ఎస్ చంగయ్య, జేవీ రాఘవులు, గని, సిపిఐ ఎంఎల్ నాయకులు కూరపాటి కోటేశ్వరరావు, సిపిఐ ,సిపిఎం, సిపిఐ ఎంఎల్ నాయకులు, ప్రజాతంత్ర వాదులు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి నివాళులు





**మాచవరం మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని వెలిగెత్తి చాటిన మహనీయులు అన్న నందమూరి తారక రామారావు అని టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు అన్నారు.ప్రతి ఒక్క పేద బడుగు బలహీన వర్గాలలో గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి అని టిడిపి సీనియర్ నాయకులు పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కొల్లి కృష్ణమూర్తి అన్నారు ఎన్టీఆర్ 29వర్ధంతి సందర్భంగా మాచవరం మండలంలో కొత్తపాలెం, మాచవరం గంగిరెడ్డిపాలెం, పిల్లుట్ల మొర్జంపాడు కొత్త గణేష్ పాడు మల్లవోలు వేమవరం పలు గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాల వద్ద 29వ వర్ధంతి సభలు , గ్రామాల్లో చిత్రపటాలకు నివాళులు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు టిడిపి నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు జోహార్ ఎన్టీఆర్ అమరహే ఎన్టీఆర్ తెలుగుదేశం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. టిడిపి మండల మాజీ అధ్యక్షులు ఎడ్లపల్లి రామారావు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేద ప్రజల కోసం మరిన్ని సంక్షేమ పథకాలను ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీని జాతీయస్థాయిలో ముందుకు నడిపిస్తున్నారు అన్నారు రెండు రూపాయల కిలో బియ్యం ద్వారా పేద ప్రజానీకానికి కడుపునిండా అన్నం పెట్టే అన్నదాతగా ఎన్టీఆర్ పేరు మరవలేమన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు పుసులూరి రామయ్య మండల తెలుగు యువత అస్సాన్వలి టిడిపి సీనియర్ ఆర్యవైశ్య నాయకులు చిట్టిపోలు నరసింహారావు టిడిపి మండల ఉపాధ్యక్షులు లగవరపు వెంకటేశ్వర్లు గుదే వెంకటేశ్వర్లు కడప శీను కొత్తపాలెం గ్రామ సర్పంచ్ యామని బ్రహ్మయ్య రామారావు గుదే రామారావు జమ్మిగంపల్లి వెంకటేశ్వర్లు జమ్మిగప్పల సైదయ్య మాలపాటి మల్లయ్య గుదే వెంకటేశ్వర్లు జమ్మికుంపుల శ్రీనివాసరావు యామని మోహన్ రావు మండల బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బడుగుల శ్రీను కొలగాని శివ కే. సేవిరి బాబు సర్పంచులు ఎల్ శివ పార్వతి సాంబశివరావు, పి నరసింహారావు, ఆకు రాజు పల్లి ఎంపీటీసీ షేక్ సైదా, మండలంలోని పలు గ్రామాల టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# 181 మంది ఉపాధ్యాయులకు ప్రతిభ అవార్డులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** సదరన్ ప్రవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలోనీ వివిధ కళాశాలలలో, పాఠశాలల్లో, విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయ అధ్యాపక ప్రొఫెసర్ తదితరు లకు సావిత్రిబాయి పూలే నేషనల్ ప్రతిభ అవార్డ్స్ ను బహుకరించారు. ఆర్గనైజేషన్ అధ్యక్షులు, వ్యవస్థాపకులు డాక్టర్ పి. నాగయ్య ఆధ్వర్యంలో ప్రతిభ అవార్డ్స్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం ఆదివారం వెంకటేశ్వర విద్యా మందిరంలో గుంటూరు కృష్ణ జిల్లాల ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా మలినేని విద్యాసంస్థల చైర్మన్ మలినేని పెరుమాళ్ళు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ అంగలకుదురు గాయత్రీ దేవి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, బయోటెక్నాలజీ ప్రొఫెసర్ కె. వసుంధరలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, కన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. కన్నా మాస్టారు, అపుంసా స్టేట్ జాయింట్ కోశాధికారి, కాటూరి పబ్లిక్ స్కూల్ అధినేత కాటూరి వెంకటేశ్వరరావులు గౌరవ అతిథులుగా కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. కొమ్మాలపాటి మోజేష్, ఆంధ్ర క్రైస్తవ న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి. రాణి శ్రీ అమృత వర్షిని, లాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల ప్రిన్సిపాల్, రీజనల్ ఇన్చార్జి అమీనా లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వక్తలు వారి వారి ప్రసంగాలలో సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం, ఆనాటి సాంఘిక సామాజిక, దురాచారాలు మూఢ నమ్మకాలు పట్ల ఆమె చేసిన పోరాట పటిమ , ప్రతిభ గురించి వివరించారు. ఆ రోజుల్లో స్త్రీలకే కాకుండా బడుగు బలహీన దళిత తదితర వర్గాల మహిళలకు చదువు ఎంతో దూరంలో ఉండేదని అలాంటి చదువును సావిత్రిబాయి పూలే ఎంతో చొరవతో ప్రత్యేకంగా పాఠశాలలు నెలకొల్పి స్త్రీ విద్యకు ప్రాధాన్యతనిచ్చిన అంశాలను వక్తలు చైతన్యవంతమైన ప్రసంగాలతో వివరించారు. సావిత్రిబాయి పూలే ప్రతిభా అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులు సైతం ఆమె పేరుతో అవార్డుల్ని అందుకోవటం ఎంతో గర్వంగా ఉందని, స్ఫూర్తిదాయకముగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతిభ అవార్డుల వేడుకల్లో దాదాపు 181 మంది ఉపాధ్యాయ, అధ్యాపక, ప్రొఫెసర్ లు ఎమ్మెల్సీ కే.ఎస్. లక్ష్మణరావు, కన్న మాస్టారు, కాటూరి వెంకటేశ్వరరావుల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. అవార్డు గ్రహీతలను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రం, మెమొంటో లను అందించారు. ఆర్గనైజేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాలేజెస్ కె. గోవిందరాజులు, వర్కింగ్ ప్రెసిడెంట్ స్కూల్స్ కొండపల్లి విల్సన్, కన్వీనర్ పి ఆర్ రత్నకుమార్, మీడియా ప్రెసిడెంట్ ఎన్ వి ఎస్ రఘు ప్రదీప్, సెక్రెటరీ ఎం రాకేష్, ఐఏఎస్ జీకే వింగ్ అధ్యక్షులు పిఎస్ ఆదిత్య, విమెన్ కోఆర్డినేటర్ డి. నాగమణి, కన్వీనర్ ఎస్పీ రసూల్ లల సమన్వయ సహకారంతో కార్యక్రమం విజయవంతమైంది.

## సమాజ శ్రేయస్సు కోసం నేటి దినపత్రిక సూర్య కృషి - జూలకంటి అక్కిరెడ్డి

**వెల్దుర్తి, మేజర్ న్యూస్ :** నేటి దినపత్రిక సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం వెల్దుర్తి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మాచర్ల నియోజకవర్గ టిడిపి యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి నేటి దినపత్రిక సూర్యను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి దినపత్రిక సూర్యలో వెలువడుతున్న కథనాలు సమాజ శ్రేయస్సు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కొనియాడారు. అదేవిధంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వెలికి తీయడంలో వారు ముందంజలో ఉంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూలకంటి అక్కిరెడ్డి, పలువురు టిడిపి నాయకులు, నేటి దినపత్రిక సూర్య మాచర్ల నియోజకవర్గ ఇంచార్జ్, సర్కులేషన్ మేనేజర్, బాహటం శేషు, వెల్దుర్తి మండల రిపోర్టర్ తవిటి శ్రీకాంత్, మాచర్ల టౌన్ రిపోర్టర్ పాటూరి మణికంఠ లు పాల్గొన్నారు.



# ప్రైవేట్ బాయ్స్ హాస్టల్‌లో విద్యార్థి మృతి

- ప్రైవేట్ బాయ్స్ హాస్టల్ లో విద్యార్థి మృతి
- కేసు నమోదు చేసిన ఎస్సై రోజా లత
- హాస్టల్ నిర్వహణ లోప భూ ఇష్టం
- లోటస్ ప్రైమ్ బాయ్స్ హాస్టల్ భవన నిర్మాణానికి పూర్తి అనుమతులున్నాయా..?
- నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని పోలీసుల హెచ్చరిక

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** నగరం లోని బ్రాడీపేట 4/11 లో గల లోటస్ ప్రైమ్ బాయ్స్ హాస్టల్ లో సిఏ చదువుతున్న విద్యార్థి కె నాగ ప్రసాద్ (24) ఆత్మహత్య చేసుకున్న సంఘటన అరండల్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాగ ప్రసాద్ బ్రాడీపేట 5/2 లోని నాగార్జున అకాడమీలో నాలుగవ సంవత్సరం చదువుతున్నట్లు చెప్పారు. లోటస్ ప్రైమ్ బాయ్స్ హాస్టల్ యాజమాన్యం సమాచారం మేరకు అరండల్ పేట ఎస్ఐ రోజాలత సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాలను విచారించి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ రోజాలత తెలిపారు. మృత దేహాన్ని వైద్య పరీక్షలు నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**హాస్టల్లో పర్యవేక్షణ లోపం...**






లోటస్ ప్రైమ్ బాయ్స్ హాస్టల్ లో ఉంటున్న విద్యార్థులు ఈ వేళకు వస్తున్నారు ఎటువైపు వెళుతున్నారు.. ఏ ఏ సమయంలో రూముల్లో ఉంటున్న సమాచారాన్ని తెలుసుకోవడంలో హాస్టల్ నిర్వాహకులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన పోలీస్ అధికారులు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల నడవడికపై సరైన తీరుల పర్యవేక్షణ లోపం ఉన్నట్లు తెలుస్తోంది. విద్యానిలయాలకు కేంద్రంగా ఉన్న బ్రాడీపేటలో ఈ సంఘటన కలకలం రేపింది. హాస్టల్ ఉంటున్న తోటి విద్యార్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ హాస్టల్ భవన యజమాని సరైన అనుమతులు లేకుండానే భవనం నిర్మించి నిబంధనలను పట్టించుకోలేదని తెలిసింది. హాస్టల్ నిర్వాహకులు సిసి టివి కెమెరాలను అన్నిచోట్ల ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం గా వ్యవహరించడంతోపాటు తోటి విద్యార్థులకు కూడా సరైన సమాచారం ఇవ్వడం లేదని తెలిసింది. విద్యార్థులు మానసిక ఆందోళన పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం లేదని ఈ ఘటన రుజువు చేస్తోంది. ఈ ఘటనతోనైనా మిగిలిన హాస్టల్ నిర్వాహకులు అవసరమైన మేరకు నిబంధనలను పాటించి సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యార్థుల కదలికలు, వారి నడవడిక, ఏ ఏ సమయంలో హాస్టల్లో ఉంటున్నారు.. వారు చదువుతున్న క్లాసుల సమయాలను అందరు పాటిస్తున్నారా లేదా అంశాలపై పూర్తిస్థాయిలో నిగా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోలీస్ అధికారులు హాస్టల్ నిర్వాహకులను సూచిస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** మూడు దశాబ్దాల కాలంలో విద్యనభ్యసించి బ్రతుకుతెరువు కోసం బాటసారూలుగా పయనించి, బ్రతుకు బాటలో స్థిరపడిన ఆనాటి విద్యార్థులు ఈనాడు చదువుల తల్లి ఒడిలో కలిసి తన మధుర జ్ఞాపకాలను, కల్మషం లేని మనసును నెమరు వేసుకుంటూ. ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశంలో ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. దుగ్గిరాల జిల్లా పరిషత్ బాలురు పాఠశాలలో 95 -96వ సంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు రైలు పేటలో ఉన్న జివిఆర్ కోల్డ్ స్టోరేజ్ ప్రాంగణంలో సమావేశం నిర్వహించారు. ఆత్మీయ సమావేశంలోకలుసుకొని అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా ఆనందోత్సవాల మధ్య సమయాన్ని గడిపారు. తదుపరి ఆత్మీయులు అందరూ కలిసి విందును ఆరగించారు.

## కొండపునేని రంగారావు కళావేదిక ప్రారంభం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండలంలోని చిలువూరు గ్రామంలో చిలువూరు కాట్రగడ్డ వెంకటసుబ్బయ్య ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన కొండపల్లి రంగారావు కళావేదికను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ వ్యవసాయదారుల కమిషనర్ సూర్యదేవర మహేంద్ర దేవ్ ,డాక్టర్ రంగి శెట్టి జగదీష్ బాబులు హాజరై ప్రాంగణంలో ఉన్న శిలాఫలకాన్ని ఆవిష్కరించి అనంతరం. రిబ్బన్ కట్ చేసి కళావేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు హై స్కూల్ ట్రస్ట్ చైర్మన్ కాట్రగడ్డ నారాయణ అధ్యక్షులుగా వ్యవహరించగా కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు పి .మధు ,ట్రస్ట్ సభ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, డి .రమాదేవి సిహెచ్ మల్లికార్జునరావు పాఠశాల హెచ్ఎం పివి నరసింహారావు, గ్రామ సర్పంచ్ షేక్ అజి జూన్, రంగి చెట్టి రమేష్ బాబు, బి. లలితానంద ప్రసాద్, మాజీ జడ్పిటిసి యేళ్ళ జయలక్ష్మి, మాజీ జడ్పిటిసి ఎడ్ల వెంకటరావు, ఎండి నిజాముద్దీన్, కే.సంనేని శ్రీ అనిత, డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు, కెవిఎస్ సాయిప్రసాద్, కుసుమకుమారి జె ట్టి బాలరాజు, ఈ మని అప్పారావు, స్టాలిన్, ఎం.నాగమల్లేశ్వరరావు, లంకా రవీంద్ర, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని గొడవర్రు గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కును అంద జేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనేని శ్రీ అనిత, గ్రామ సర్పంచి విశ్వనాథంపల్లి ఉమాదేవి ఎంపీటీసీ విశ్వనాథంపల్లి శివకుమార్, ప్రసంగి వీర కుమారస్వామి, గోపీనాథ్ భవాని, నడకుదుటి బాపిరాజు, శ్రీను గోవిందరాజులు, ఆనంద పల్లి మైలా, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**తుమ్మపూడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 87,000 రూపాయల చెక్కు పంపిణీ**

దుగ్గిరాల మండల పరిధిలోని తుమ్మపూడి గ్రామంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద తెలుగుదేశం పార్టీ నాయకులు 87 వేల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు కే.సంనేని శ్రీ అనిత, ఎంపిటిసి వాసిరెడ్డి లక్ష్మీదేవి ,పార్టీ నాయకులు నర్రా శ్రీనివాసరావు, నాగరాజు ఎం.సాంబశివరావు, మరియదాసు, కేసంనేని వాసు బాబు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే మొదటి ఈ ట్రాక్టర్ షోరూం ప్రారంభం

- రైతులకు సబ్సిడీతో అందించేలా ప్రణాళికలు
- గ్రామపంచాయతీ మున్సిపాలిటీలో వినియోగించే విధంగా చర్యలు
- ప్రతి ఒక్కరూ సాంప్రదాయ ఇంధన వనరులను వినియోగించాలి
- ప్రారంభించిన మంత్రి అచ్చెన్నాయుడు





**పెదకాకాని, మేజర్ న్యూస్ :** డీజిల్ పెట్రోల్ వాహనాల వినియోగం క్రమంగా తగ్గిస్తూ ఎలక్ట్రికల్ బస్సులు,కార్లు, టూవీలర్స్ ప్రజలు వాడుతున్నారని,అయితే ఆసియా ఖండంలోనే తొలిసారిగా ఎలక్ట్రికల్ ట్రాక్టర్ ను రైతులకు అందుబాటులోనికి తేవడం శుభ పరిణామం అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు అన్నారు. గుంటూరు ఆటోనగర్లో నూతన ఎలక్ట్రికల్ ట్రాక్టర్ షో రూమ్ ను ఆదివారం మంత్రి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తక్కువ నిర్వహణ ఖర్చుతో ఎక్కువకాలం సేవలు అందించే ఈ ట్రాక్టర్ రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సూచనలు తమ ప్రభుత్వం పాటిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శనీయత రాష్ట్ర అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. అగ్రికల్చర్,హార్టికల్చర్ పనులకు సాధన ట్రాక్టర్లు ఏ విధంగా అయితే రైతులు వినియోగిస్తారో ఈ ట్రాక్టర్ ను అదేవిధంగా ఉపయోగించవచ్చునన్నారు. గ్రామపంచాయతీలు మున్సిపాలిటీలో ఇలాంటి ట్రాక్టర్లు తీసుకువచ్చేలా ఆలోచన చేస్తామన్నారు. అలాగే రైతులకు సబ్సిడీతో ఈ ట్రాక్టర్లు అందుబాటులోకి వచ్చే విధంగా ప్రణాళిక రూపొందిస్తామన్నారు. రాష్ట్రంలో భారీ స్థాయిలో ఛార్జింగ్ స్టేషన్లో అందుబాటులోకి తెచ్చే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని,ప్రతి ఒక్కరూ సోలార్ వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ వాతావరణ, ధ్వని కాలుష్యాన్ని నివారించి గ్రీన్ ఎనర్జీని పెంపొందించడానికి ఎలక్ట్రికల్ వాహనాలు ఉపయోగపడతాయన్నారు. మురుగన్ గ్రూప్ సీఈఓ కె.హరిచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఐదు గంటలు చార్జింగ్ పెడితే ఐదు టన్నుల భారాన్ని ఈ ట్రాక్టర్ మోయగలదన్నారు అన్ని పరీక్షలు చేసిన తర్వాతే నేడు రైతులకు అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన తెలియజేశారు. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి ఈ ట్రాక్టర్లు నడిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : చీఫ్ విప్ జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్ :** నడిగడ్డలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్న చీఫ్ విప్ జీవీ పశు సంరక్షణ లక్ష్యంగా సోమవారం నుంచి వినుకొండ నియోజకవర్గవ్యాప్తంగా ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఈ నెల 20 నుంచి 31 వరకు నిర్వహించనున్న ఉచిత పశువైద్య శిబిరాలను పాడిరైతులు, పెంపకందారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో రోజూ మండలానికి 2 పంచాయతీల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి పశువులకు వైద్య పరీక్షలు, చికిత్సలు చేసి మందులు అందిస్తామన్నారు. దీంతో పాటు పశు సంవర్ధక శాఖ పరిధిలో అమలు చేస్తున్న వివిధ పథకాలపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8.30 గంటలకు వినుకొండ మండలం నడిగడ్డలో స్వయంగా ఆయనే ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించనున్నారు. పాడి పరిశ్రమకు ప్రోత్సాహం ఇవ్వడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహద పడుతుందన్నారు చీఫ్ విప్ జీవీ. అంతేకాక పశు వైద్యం, గర్భకోశ వ్యాధులకు చికిత్స, వ్యాధి నిరోధక టీకాలు, నట్టల నివారణ మందుల పంపిణీ, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహన సదస్సులు ఉంటాయని చెప్పారు. మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి బృందంలో ఒక పశు వైద్యాధికారి, పారా వెటర్నరీ సిబ్బంది, గోపాలమిత్ర, పశుసంవర్ధక సహాయకులు, అటెండర్లు పాల్గొంటారన్నారు.


18 వసంతాల 'నేటి దినపత్రిక సూర్య' మహాయజ్ఞంలో
'నేటి దినపత్రిక సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను
అధిగమించింది. ఈ ప్రస్థానంలో
సూర్యాక్షరంతో మమేకమైన 'నేటి దినపత్రిక సూర్య'
కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు.
మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు,
శ్రేయోభిలాషులకు పేరుపేరునా
కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు... పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.
సెల్ : 9705554777



## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో
సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది,
అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో
"నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని
నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో
ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను.
ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి
ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం,
5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను,
8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్,
11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి,
13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466
ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



## నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

సంక్రాంతి శుభాకాంక్షలు..
"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | |
|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | వి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్: 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | రాజ్‌కుమార్<br>పిడుగురాళ్ళటౌన్ రిపోర్టర్<br>సెల్ : 9160218268 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |